



చింతలపాడు, బొడ్లపాడు గ్రామాల మధ్య వివాదాస్పదమైన డి-పట్టా భూముల ఇవే..

కల సాకారమవ్వదా?

● గుమ్మిడిగెడ్డ మిగులు జలాలు వట్టిగెడ్డలో కలిసేదెప్పుడో?
● టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 7 కిలోమీటర్ల కాలువ తవ్వకం ● మరో కిలో మీటరు తవ్వకానికి అడ్డంకులు
● డి-పట్టా భూములు ఇచ్చేందుకు అంగీకరించని గిరిజనులు ● కనీస చొరవచూపని వైసీపీ సర్కారు

వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సస్యశ్యామలం కావాల్సిన భూములు బీడువారి పోతున్నాయి. గుమ్మిడిగెడ్డ మిగులు జలాలు వట్టిగెడ్డలో కలిసేందుకు అవసరమైన కాలువ తవ్వకంపై నిర్లక్ష్యం చేస్తోంది. కేవలం 4 ఎకరాల డి-పట్టా భూమే దీనికి అడ్డంకిగా మారింది. దీన్ని పరిష్కరించాల్సిన వైసీపీ ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 90 శాతం ఈ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులు చేయడంలో ఈ సర్కారు తాత్సారం చేస్తోంది. ఫలితంగా దాదాపు 4 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. ఈ కల సాకారమయ్యే పరిస్థితి కనిపించడం లేదు.

-(జియ్యమ్మవలస)



వట్టిగెడ్డ రిజర్వాయర్

జియ్యమ్మవలస మండల జీవనాధారమైన వట్టిగెడ్డ రిజ ర్వాయర్‌లోకి గుమ్మిడిగెడ్డ మిగులు జలాలను తరలించేందుకు 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.88 కోట్లు మంజూరు చేసింది. అయితే ఈ పనులు మాత్రం జరగ లేదు. దీంతో 2012-13 ఆర్థిక సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్లతో మళ్లీ రూ.9.80కోట్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో గుమ్మ లక్ష్మీపురం మండలం రేగిడి వద్ద గుమ్మిడిగెడ్డపై ఆనకట్ట నిర్మించి అక్కడి నుంచి పూర్తిస్థాయిలో కాలువ తవ్వకాలు, డ్రాపులు, కల్వర్టులు, యూటీలు నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే భూసేకరణ విషయంలో కొంత ఇబ్బందులు రావడంతో పనులు నత్తనడకన సాగాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.9 కోట్లు విలువైన పనులు జరిగాయి. తరువాత 2018-19 ఆర్థిక సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వం చివరి దశలో రివైజ్డ్ ఎస్టిమేట్లతో రూ.12.80 కోట్లు మంజూరు చేసింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. టీడీపీ హయాంలోనే 90 శాతం ఆనకట్ట, 80 శాతం కాలువ నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన పనులను పూర్తి చేసేందుకు జగన్ సర్కారు చర్యలు చేపట్టడం లేదు. ఈ పనులు పూర్తయితే గుమ్మలక్ష్మీపురం మండలంలో 600 ఎకరాలు, వట్టిగెడ్డ రిజర్వాయర్ పరిధిలో 3,290 ఎకరాల అదనపు ఆయకట్టుకు సాగునీరంది ఈ ప్రాంతం సస్యశ్యామలం కానుంది.

కర్లగండ రిజర్వాయర్ ఊసెత్తని ప్రభుత్వం..

గుమ్మలక్ష్మీపురం మండలం కర్లగండ గ్రామ ఎగువన రిజర్వాయర్ నిర్మాణం కలగా మారింది. దీనికోసం గిరిజనులు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నా ప్రయోజనం ఉండడం లేదు. కొమరాడ, కురుపాం, జియ్యమ్మవలస మండలాల పరిధిలో 3,100 ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగునీరందించేందుకు కర్లగండ వద్ద రిజర్వాయర్ నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు. కానీ, వైసీపీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే దేరువాడగెడ్డ నుంచి నీరు గ్రాండ చెక్‌డ్యాం వరకు వచ్చి కొత్తవలస గ్రామ దిగువన రేగిడిగెడ్డలో కలుస్తుంది. దీనివల్ల పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందని గిరిజనులు చెబుతున్నారు.

అడ్డంకిని తొలగించని ప్రభుత్వం..

గుమ్మిడిగెడ్డ నుంచి వట్టిగెడ్డ రిజర్వాయర్‌కు మిగులు జలాలు పంపించేందుకు 8 కిలో మీటర్ల కాలువ తవ్వాల్సి ఉంది. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 7 కిలోమీటర్ల కాలువ తవ్వి లెవెల్ కూడా చేశారు. మరో కిలో మీటరు తవ్వితే లోయల ద్వారా నీరు నేరుగా వట్టిగెడ్డ కాలువకు చేరి ఉండేది. కానీ, ఇక్కడ కొన్ని అడ్డంకులు ఏర్పడ్డాయి. మొత్తం ఈ కాలువ కోసం అధికారులు 24.5 ఎకరాలు సేకరించారు. 2012-13లో కాలువ పనులు ప్రారంభించిన సమయంలోనే 14 ఎకరాలకు సంబంధించి రైతులకు అధికారులు నష్ట పరిహారం చెల్లించి ఎటువంటి వివాదం లేకుండా చేశారు. మిగిలిన 10.5 ఎకరాల్లో 6.5 ఎకరాల ప్రభుత్వ భూమిని నీటి పారుదలశాఖకు రెవెన్యూ శాఖ ఇచ్చింది. దీంతో 7 కిలోమీటర్ల వరకు కాలువ తవ్వకానికి ఎటువంటి అడ్డంకులు ఏర్పడలేదు. మిగిలిన కిలో మీటరుకు సంబంధించిన 4 ఎకరాల భూములు గుమ్మలక్ష్మీపురం మండలం చింతలపాడు, బొడ్లగూడ గ్రామాల పరిధిలో ఉన్నాయి. ఇవి డిపట్టా భూములు కావడంతో కాలువ తవ్వకానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ భూములు గిరిజనుల ఆధీనంలో ఉండడంతో వాటిని ఇచ్చేందుకు వారు ససేమిరా అన్నారు. దీంతో కాలువ పనులు నిలిచిపోయాయి. 2019 తరువాత ఒకసారి కాలువ తవ్వేందుకు అధికారులు ప్రయత్నించగా గిరిజనులు అడ్డుకు న్నారు. ఆ తరువాత వాటి జోలికి అధికారులు పోలేదు. గిరిజనులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.



గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి నుంచి తవ్విన కాలువ

జ్వరంతో చిన్నారి మృతి

● ఆలస్యంగా వెలుగులోకి ● వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమా?



నైనిక (ఫైల్)

కొమరాడ, జనవరి 30: జ్వరంతో గిరిజన చిన్నారి మృత్యువాత పడింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొమరాడ మండలం చోళ్లపదం పంచాయతీ పరిధిలోని నాగావళి నది ఆవల ఉన్న రెబ్బ గ్రామానికి చెందిన ఏడాది చిన్నారి కద్రక నైనిక ఆదివారం రాత్రి విశాఖ కేజీహెచ్‌లో మృతి చెందినట్లు తల్లిదండ్రులు కద్రక సూరమ్మ, పారయ్య తెలిపారు. నైనికకు జ్వరం రావడంతో ఈ నెల 25న కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీకి తీసుకువెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పార్వతీపురం జిల్లా కేంద్రాసుపత్రికి వైద్యులు రిఫర్ చేశారు. దీంతో అదే రోజు సాయంత్రం 4 గంటలకు పార్వతీపురం వైద్యశాలకు చిన్నారిని తీసుకెళ్లారు. ఇక్కడ చికిత్స అందించిన అనంతరం ఆదేరోజు రాత్రి 11.30 గంటల ప్రాంతంలో విజయనగరంలోని చిన్న పిల్లల వైద్యశాల ఘోషాసుపత్రికి వైద్యులు రిఫర్ చేశారు. దీంతో మరుసటి రోజు 7 గంటలకు కేజీహెచ్‌లో జాయిన్ అయ్యారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 28న నైనిక మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

వైద్య సదుపాయం ఏదీ?

రెబ్బ, వానదార గ్రామాలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఈ గ్రామాలకు వైద్య సిబ్బంది చేరుకోవాలంటే నాగావళి నదిని దాటాలి. దీంతో ఈ గ్రామాల వైపు వైద్య సిబ్బంది కన్నెత్తిచూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. గతంలో తమ గ్రామాల్లో పలువురు జ్వరాలబారిన సమ యంలో కూడా వైద్య సిబ్బంది రాలేదని, పత్రికల్లో కథనాలు వస్తే తప్ప ఇక్కడకు రావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ నెల 25న జ్వరంతో బాధపడుతూ కేఆర్‌బీ పురం పీహెచ్‌సీకి నైనికను తీసుకువస్తే మరుసటి రోజు కూడా గ్రామానికి వైద్య సిబ్బంది వెళ్లలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. నైనికతో పాటు ఆమె సోదరి శ్రీలత కూడా జ్వరంతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతుంది. అయితే నైనిక మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేటప్పుడు శ్రీలతను కూడా ఇంటికి తీసుకువచ్చినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ముఖ్యంగా పీహెచ్‌సీల్లో వైద్యులు అందుబాటులో ఉండకపో వడం, గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటనలు, వైద్య శిబిరాలు అంతంత మాత్రంగానే ఉండటంతో గిరిజనులకు ప్రభుత్వ వైద్యం సక్రమంగా అందడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్మోహన్ రావు వివరణ కోరగా.. చిన్నారి నైనిక మృతిపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని సందర్శించడంతో పాటు చిన్నారికి అందించిన వైద్యంపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు.

శరణు పోలమాంబ

● శంబర మారుజాతరకు పోటెత్తిన భక్తులు
● కిక్కిరిసిన క్యూలైన్లు



శంబర పోలమాంబ



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



మొక్కుబడి చెల్లిస్తున్న భక్తురాలు



రోడ్డు మీదకు వచ్చిన భక్తుల క్యూలైన్

మక్కువ, సాలూరు/రూరల్, జనవరి 30: శంబర పోల మాంబ మారుజాతరకు భక్తులు పోటెత్తారు. మంగళవారం ఉదయం నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. క్యూలైన్లు అన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు క్యూలైన్లు దాటి కేశఖండనశాల వైపుగా వచ్చి ఎండలోనే బారులు తీరారు. సాలూరు డిపో నుంచి శంబరకు 15 బస్సులు, పార్వతీపురం డిపో నుంచి నాలుగు బస్సులు నడిపినట్లు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణాధికారి టీవీఎస్ సుధాకర్, సాలూరు డిపో మేనేజర్ భాస్కరరెడ్డి తెలిపారు. బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను భక్తులు ఆశ్రయించారు. దీంతో వారు అధిక చార్జీలను వసూలు చేశారు. రెండు కిలో మీటర్ల దూరంలో పార్కింగ్ ప్రదేశాల్లో ప్రైవేట్ వాహనాలను నిలిపివేయడంతో భక్తులు నడుచుకొని గుడికి చేరుకున్నారు. వనం గుడి వద్ద భక్తులు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. పలువురు తలనీలాలను సమర్పించా రు. భక్తులకు దేవదాయశాఖ ఉచిత ప్రసాదం అందించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సాలూరు రూరల్, పట్టణ సీఐలు ఎస్.ధనంజయరావు, జీడీ బాబు ఆధ్వర్యంలో 150 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి, నాయకులు చిట్టి, ఆముదాల పరమేశు, పిన్నింటి ప్రసాద్‌బాబు,గుళ్ల వేణుగోపాలరావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.



జయహో బీసీ సదస్సులో పాల్గొన్న టీడీపీ నేతలు

● వచ్చేది టీడీపీ ప్రభుత్వమే
● చంద్రబాబు విజయానికి సమష్టిగా కృషి చేద్దాం
● బీసీ బహిరంగ సభలో టీడీపీ నాయకులు

జగన్‌రెడ్డి ఓటమి ఖాయం

జియ్యమ్మవలస, జనవరి 30: వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌రెడ్డి ఓటమి ఖాయమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. మంగళవారం కుదమ గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ పల్ల రాంబాబు అధ్యక్షతన జయహో బీసీ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్ హాజరై మాట్లాడారు. 'రాష్ట్రంలో జగన్‌రెడ్డి నియంతృత్వ ధోర ణితో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి నెలకొంది. జగన్ తన ఓటమిని కొద్ది రోజుల క్రితమే అంగీకరించి భయ పడుతున్నారు. ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలి. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించే బాధ్యత మనందరిపై ఉంది. లేదంటే మన బతుకులు కుక్కలు చింపిన విస్తరిలా తయారవుతాయి. కొద్ది రోజుల్లోనే టీడీపీ ప్రభుత్వం రానుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం. అప్పుడు వైసీపీకి వడ్డీతో సహా తిరిగి ఇచ్చేస్తాం. మన అభ్యర్థి తోయక జగదీశ్వరిని గెలిపించాలి. రాష్ట్ర అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబుతోనే సాధ్యం. మరొకసారి సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని నమ్మవద్దు.' అని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ముఖ్య నాయకులు శేఖరపాత్రుడు, అక్కేన మధుసూదనరావు, ముదిలిబాబు విజయవాంకుశం, గురనా శ్రీరామ్మూర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు డొంకాడ మంగమ్మ, నియోజక వర్గ జనసేన అధ్యక్షుడు కద్రక మల్లేశ్వరరావు, వెంపటాపు భారతి, అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

8న జిల్లాలో లోకేష్ పర్యటన

● సాలూరులో బహిరంగ సభ ● సభాస్థలిని పరిశీలించిన సంధ్యారాణి

సాలూరు, జనవరి 30: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ ఫిబ్రవరి 8న జిల్లాలో పర్యటించనున్నారు. సాలూరులో భారీ బహిరంగ సభ నిర్వహించ నున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మిడి సంధ్యారాణి మంగళ వారం స్థానిక విలేకరులకు తెలిపారు. బహిరంగ సభ కోసం పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఉన్న 9 ఎకరాల స్థలాన్ని శ్రేణులతో కలిసి వెళ్లి ఆమె పరిశీ లించారు. లోకేష్ యువగళం పాదయాత్రతో యువకులు, ప్రజల్లో ఉత్తేజాన్ని నింపారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీదే విజయమని చెప్పారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఆమె వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముఖీ సూర్యనారాయణ, సాలూరు, పాచిపెంట, మెంటాడ, మక్కువ నాయకులు నిమ్మాది తిరుపతిరావు, పిన్నింటి ప్రసాద్‌బాబు, వెంకటరావు, వేణు, పరమేష్ తదితరులు ఉన్నారు.



సభా స్థలిని పరిశీలిస్తున్న సంధ్యారాణి, తదితరులు

● ఐటీడీఏ ఎదుట ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థుల ధర్నా



ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తున్న గిరిజన విద్యార్థులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

బెలగాం, జనవరి 30: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్, గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థులు పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పాలకులు మారినా గిరిజనుల తలరాత మాత్రం మారడం లేదన్నారు. గిరిజన విద్యార్థుకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. నాన్ షెడ్యూల్ ఏరియా గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో కలపాలని, గిరిజన ప్రాంతాల్లో జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, అన్ని పాఠశాలల్లో హెచ్‌ఎంలను, ప్రతి జీపీఎస్ పాఠశాలకు ఇద్దరు ఎస్‌జీటీలను, ఆశ్రమ పాఠశాలలకు ఏఎన్ఎం, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించాలని, సవరభాషా వలంటీర్లను మార్చి, ఏప్రిల్ నెలల్లో కూడా కొనసా గించాలని, సీఆర్టీలను రెగ్యులర్ చేయాలని, విద్యా ర్థుల మెస్ చార్జీలను చెల్లించాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 12న పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకుడు ఎస్.మురళీ, గిరిజన విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఓటమి ఖాయం

- మాజీ మంత్రి కోండ్రు
- పలు చోట్ల టీడీపీలోకి చేరికలు

రాజాం, జనవరి 30: వైసీపీ ప్రభుత్వానికి భవిష్యత్‌లో భారీ ఓటమి తప్పదని మాజీ మంత్రి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. మంగళవారం రాత్రి మండలం దోసరి రామినాయుడువలస గ్రామాల నుంచి భారీగా చేరికలు జరిగాయి. రెండు గ్రామాల నుంచి 300 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి పార్టీ కండువ వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు తొమ్మిది నెలల్లో దోచుకున్న సొమ్ముతో సిద్ధమంటూ సీఎం జగన్ ప్రచార సభలు నిర్వహిస్తున్నారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వంగా వెంకటరావు, గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, జరజాన నీలయ్య, శాసపు రాజేష్‌కుమార్, మరిపి జగన్మోహన్‌రావు, పొన్నాడ భీమేశ్వరరావు, గణేష్, గణపతి, మాడుగుల జయరాం, కుమార్, వై శంకర్, తాడి రాము తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో వైసీపీ నాయకులు, మాజీ సర్పంచ్ కురమాన ఎర్రయ్య, బొత్స అప్పన్న, రాము, బొత్స సింహాచలం, తవుడు, సూరయ్య సింహాచలం, కొనావాడు, రాముడు, జనసేన నాయకులు డోల ప్రసాద్, కొన్న ఈశ్వరరావు, కుమార్, కొవ్వాడ దుర్గాప్రసాద్, బొత్స రాంబాబు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.



రాజాంలో టీడీపీలో చేరిన వారితో కోండ్రు మురళీమోహన్

కొట్టక్కిలో టీడీపీలో చేరిక

రామభద్రపురం: మండల పరిధిలోని కొట్టక్కి గ్రామంలో 20 కుటుంబాలు అధికార వైసీపీని వీడి బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బేబీనాయన సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి బేబీనాయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ నాయకులు మడక తిరుపతినాయుడు, కర్రోతు తిరుపతి, చింతల రామకృష్ణ, ముల్లు రాంబా బు, వంగపండు అప్పలనాయుడు, రవ్వా ఈశ్వరరావు, గంట సాయికుమార్, బీమునాయుడు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలపై దృష్టి కేంద్రీకరించండి



విజయనగరంలో మాట్లాడుతున్న అదితి గజపతిరాజు

విజయనగరం రూరల్, జనవరి 30: ఓటరు జాబితాపై క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు, సెక్షన్ ఇన్‌చార్జిలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని టీడీపీ విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు చెప్పారు. క్లస్టర్‌ల వారీగా మంగళవారం పార్టీ కార్యాలయంలో క్షేత్రస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తప్పులులేని ఓటర్ల జాబితా కోసం ప్రతి కార్యకర్త శ్రమించాల్సి వుందన్నారు. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా వివిధ డివిజన్లు, గ్రామాల్లో ఎక్కువగా చేసిన వారిని ఆమె ప్రశంసించారు. టీడీపీ నాయకులు ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, విమలారాణి, కోదండరామ్, బెవర భరత్, క్లస్టర్ ఇన్‌చార్జిలు ముద్దాడ చంద్రశేఖర్, పలువురు యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

రాజాం: చంద్రబాబునాయుడు రూపకల్పన చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శ్యాంపురం టీడీపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ సర్వే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాం టౌన్, రూరల్, రేగిడి క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జిలు, కుటుంబ సాధికార సారథులకు దిశా నిర్దేశం చేశారు. విమలారాణి, సబ్బవరపు ప్రసాద్, నల్లం శ్రీను, జారా చౌదరి, సూరిబాబు, వంశీ, ప్రసాద్, వంగా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ● సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమంలో మాట్లాడారు. గురవాన నారాయణరావు, సుమల వెంకట మన్మథరావు, కెల్ల వెంకటరమణ, వి.సన్యాసినాయుడు, గుర్జాపు రాము తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైసీపీ ఓడిపోవడానికి సిద్ధంగా ఉండాలని బొబ్బిలి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బేబీనాయన వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా తెలుగుదేశం నేతలు అఖండ విజయం సాధిస్తారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్, చింతల చినమ్మతల్లి తదితరులు పాల్గొన్నారు. ● కొట్టక్కి గ్రామంలో మంగళవారం జరిగిన బీసీ గర్జన సభకు వచ్చిన బేబీనాయనకు ఘనస్వాగతం లభించింది. మేళతాళాలతోను, మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు.

అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని దివాలా తీయించారు



ఎస్.కోటలో బైక్ ర్యాలీ చేస్తున్న గొంప కృష్ణ

శృంగవరపుకోట, జనవరి 30: ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చినందుకు సీఎం జగన్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. ప్రజలను చైతన్య పరిచేందుకు కార్యకర్తలతో కలసి మంగళవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ ఏకపక్ష నిర్ణయాలు ప్రజల కు పెనుభారంగా మారాయన్నారు. వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి పె ట్రోల్, డీజల్, ధరలను నిరంతరం పెంచుతున్నారన్నారు. మూడేళ్లలో ఆరు సార్లు విద్యుత్ చార్జీలను పెంచిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్య క్రమంలో విశాఖ పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, అడారి రమేష్, మాదిబోయిన మంగరాజు, ఇందుకూరి శీనురాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పథకాలను ప్రజలకు వివరించాలి



మాటాడుతున్న విమల

వంగర, జనవరి 30: చంద్రబాబు రూపొందించిన పథకాలను ప్రజలకు వివరించి పార్టీ విజయమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఇంటిగ్రేటెడ్ ట్రైనీ టీడీపీ పరిశీలకులు విమలాదేవి అన్నారు. మంగళవారం వంగరలో టీడీపీ బూత్ కమిటీ సభ్యుల శిక్షణకు హాజరైన ఆమె మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి ఉంటే... వాటిని వెంటనే చేర్చేలా చూడాలన్నారు. దొంగ ఓట్లను బూత్ స్థాయిలో గుర్తించి.. తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్ఠు లేని సమాజమే లక్ష్యం

- డీఎంహెచ్‌వో భాస్కరరావు



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

విజయనగరం రింగురోడ్డు, జనవరి 30: కుష్ఠు వ్యాధి లేని సమాజమే లక్ష్యమని డీఎం హెచ్‌వో డాక్టర్ ఎస్ భాస్కరరావు అన్నారు. కుష్ఠు నివారణ దినో త్సవాన్ని పురస్కరించుకుని డీఎం హెచ్‌వో కార్యాలయంలో మహాత్మగాంధీ చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డీఎం హెచ్‌వో కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో వ్యాధిపై అవగాహన పెంచ డానికి వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వ ఆసుప త్రుల్లో ప్రత్యేక చికిత్సలతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నట్టు తెలిపారు. ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎస్ సూర్యనారాయణ, జిల్లా న్యూక్లియర్ వైద్యాధికారి డాక్టరు రమేశ్వరీ ప్రభ, లెప్రసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ● కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని లెప్రసీ మిషన్, హీల్ ప్రాజెక్టు ప్రతినిధి తాలాడ దీప్తి అన్నారు. మంగళవారం కుష్ఠు వ్యాధి ని ర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చెల్లూరు నుంచి వై రోడ్డు జంక్షన్ వర కూ అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కు ష్ఠు వ్యాధి నిర్మూలనపై సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వీటీసీ ప్రిన్సిపాల్ ఫణి, హీల్ ప్రాజెక్టు మేనేజర్ కిస్మత్ నందా, సీడీపీవో వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

విజయనగరం రూరల్, జనవరి 30: నగరంలోని 22, 23 డివిజన్ల పరిధిలో 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకి గ్యారెంటీ' కార్యక్రమం కంది మురళీనాయుడు, కంది శమంతక మణి, గొల్లకోటి గురునాథ్, గొల్లకోటి శివ తదితరుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి అదితి గజపతిరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు వివరించారు. అడగడుగునా ఆమెకు ఆయా డివిజన్ల ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు...

● గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు చెప్పారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ ప్రత్యేక బాటలో వెళ్లారన్నారు. అహింసా అన్న ఆయుధంతో ముందుకు సాగారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అదితి గజపతిరాజు, ఐవీపీ రాజు, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, అనురాధ బేగం తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలన్నీ తప్పుల తడక



జాబితాలో చనిపోయిన వారి పేరు

లక్కవరపుకోట, జనవరి 30: ఎస్.కోట నియోజకవర్గంలోని 270 బూత్‌లకు సంబంధించిన ఓటర్ల జాబితాలన్నీ తప్పులతో నిండి ఉన్నాయని ఎల్.కోట మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు మంగళవారం ఆరోపించారు. ప్రతి బూత్‌లో కనీసం 10 నుంచి 20 ఓట్ల వరకూ తప్పులుగా ఉన్నాయన్నారు. ఈ విధంగా చూస్తే సుమారు నాలుగు వేల నుంచి అయిదు వేల ఓట్లు తొలగించాల్సి ఉందన్నారు. గతానికి భిన్నంగా బీఎల్‌వోలు వ్యవహరించారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ఎక్కడా పాటించలేదని, మరణాలు, డబుల్ ఎంట్రీలు, ఒక ఊరు ఓట్లు మరొక ఊరిలో ఉండడం వంటివి జాబితాల్లో చాలా సాధారణంగా దర్శనమిచ్చాయని పేర్కొన్నారు. కల్లేపల్లి గ్రామానికి చెందిన 147, 148 బూతుల్లో మూడేళ్ల క్రితం మరణించిన వారి పేర్లు దర్శనమివ్వడం విచిత్రం. అదే విధంగా పక్క పంచాయతీల ఓటర్లు కల్లేపల్లి బూతుల్లో దర్శనమిచ్చారన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ఈ సమస్యలపై లలితకుమారితో కలిసి నియోజకవర్గ ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. స్థానిక అధికారులకు చెప్పినా ఫలితం లేదన్నారు.

భక్తిశ్రద్ధలతో త్యాగరాజ స్వామి ఆరాధన



త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవంలో భాగంగా సంగీత కళాకారుల ర్యాలీ

విజయనగరం రూరల్, జనవరి 30: నగరంలోని కొత్తపేట మండపం వద్ద మంగళవారం భక్తిశ్రద్ధలతో త్యాగరాజస్వామి ఆరాధన, ఆదిభట్ల నారాయణదాసు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్, రోటరీ దశగి పే ట్రాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉ దయం 8 గంటలకు మూడులాంతర్లు ఉన్న పైడితల్లమ్మ ఆలయం నుంచి కొ త్తపేట మండపం సమీపంలోని బుక్కావీధిలో కాశీపతి రావు స్మారక భవనం వ రకూ అప్పన్న బృందం నాదస్వరంతో తిరువీధి నిర్వహించారు. ప్రఖ్యాత వే ణు గాన విద్వాంసుడు మోడేకుర్తి విశ్వేశ్వరరావు త్యాగరాజు వేషంతో సంప్రదా యంకంగా ఊరేగింపులో పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు దవళ సర్వేశ్వరరావు, శివరామవర్మ, డాక్టరు పద్మప్రియ, మండపాక రవితో అసోసియేషన్ ప్రతినిధు లు పాల్గొన్నారు. ● మహారాజా సంగీత నృత్య కళాశాలలో త్యాగరాజ స్వామి ఆ రాధనోత్సవం వైభవంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఉన్న త్యాగరాజస్వామి విగ్రహానికి ప్రిన్సిపాల్ కేవీఎల్ శాస్త్రి పూలమాల వేశారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సాయంత్రం గాత్ర కచేరీ నిర్వహించారు.

దీక్ష విరమించిన జనసేన నేత

- గ్రంథాలయం పనులకు శ్రీకారం చుడతామని అధికారుల హామీ

బొబ్బిలి జనవరి 30: బొబ్బిలి పట్టణంలో గ్రంథాలయం భవనం మరమ్మతు పనుల విషయమైన మున్సిపల్ అధికారులు వచ్చి హామీ ఇవ్వడంతో జనసేన నేత పాలూరు బాబు తన దీక్షను మంగళవారం సాయంత్రం విరమించారు. స్థానిక ఎన్టీఆర్ కూడలిలో బాబు తమ పార్టీ కార్యకర్తలతో కలిసి నిరవధిక దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. ఆయన మంచినీళ్లు కూడా తాగకుండా కఠోరంగా దీక్ష చేస్తున్నారు. దీనిపై కార్యకర్తల్లో ఆందోళన నెలకొనడంతో మున్సిపల్ డీఈఈ కనకరాజు, మేనేజరు బీఎండీ శివప్రసాద్, ఏఈ రమేష్‌లు దీక్షా శిబిరానికి వచ్చి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బేబీనాయన, పాలూరు బాబులతో చర్చలు జరిపారు. గ్రంథాలయం భవనం మరమ్మతు పనుల కోసం 6.50 లక్షల రూపాయలతో బుధవారం నుంచి పనులకు శ్రీకారం చుడతామని, పదిరోజుల్లో పనులు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో దీక్షలో ఉన్న పాలూరు బాబుకు బేబీనాయన నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, రౌతు రామ్మూర్తి, గెంబలి శ్రీనివాసరావు, పాలవలస గౌరు, జనసేన నేతలు సంచాన గంగాధర్, లంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన-వైసీపీ గరం గరం

బొబ్బిలి పట్టణంలోని గ్రంథాలయ సమస్య జనసేన, తెలుగుదేశం-వైసీపీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. పాలూరు బాబు మాట్లాడుతూ గ్రంథాలయం పనులు చేయడానికి చెట్టు అడ్డంకిగా ఉందని మున్సిపల్ ఛైర్మన్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిపై స్పందించిన మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ గ్రంథాలయానికి పాత స్కూలులో వసతి కల్పించామన్నారు. గ్రంథాలయం వద్దనున్న పురాతనమైన పెద్ద చెట్టును తొలగించడం పెద్ద సమస్య అయిందని, అందుకే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు రేజేటి విస్సు, చోడిగంజి తదితరులు ఉన్నారు.



దీక్ష విరమింపజేస్తున్న బేబీనాయన

రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి

విజయనగరం దాసన్నపేట: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, రవాణాశాఖ ఉప కమిషనర్ రవీంద్రనాథ్ చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మజ్జి అప్పారావు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా విస్తృతస్థాయిలో రహదారి భద్రతా కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి వాహనదారుడు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో సభ్యుడు హరిబాబు, శ్రీరామమూర్తి, కృష్ణ, పరమేశం తదితరులు పాల్గొన్నారు.

నేడు జాబ్‌మేళా

విజయనగరం రూరల్: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సీతం ఇంజినీరింగు కళాశాలలో బుధవారం జాబ్‌మేళాను నిర్వహించనున్నట్టు నిర్వాహకులు, సంస్థ అధికారులు రోహిణి, గోవిందరావు, సాయి కృష్ణ చైతన్య, రమేష్, భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 5,892 పోస్టులను వివిధ కంపెనీల్లో భర్తీ చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, ఈ జాబ్ మేళాకు సహకరించారని పేర్కొన్నారు. 87 బహుళజాతి కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరౌతారని పేర్కొన్నారు. ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డి, సీతం కళాశాల డైరక్టరు మజ్జి శశిభూషణరావులు ఈ జాబ్‌మేళాను పర్యవేక్షించనున్నా రని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

విజయనగరం దాసన్నపేట: శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ జయకుమార్ అన్నారు. మంగళవారం ఆర్కే టౌన్‌షిప్‌లో నాబార్డు సహకారంతో నిర్వహిస్తున్న ఎలక్ట్రీషియన్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయకుమార్ హాజరయ్యారు. 28 మంది నిరుద్యోగ యువకులు శిక్షణ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ మేనేజర్ నాగరాజు, సెంటర్ ఇన్‌చార్జి కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తుల పంపిణీ

బాడంగి, జనవరి 30: తెంటు భారతమ్మ వర్ధంతి సందర్భంగా సత్యంనాయుడు కోడూరు ఎంపీపీ పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీపీ భోగి గసరి, మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ తెంటు నారాయణరావు, ఎంపీపీ ప్రతినిధి తెంటు మాధవరావు పాల్గొన్నారు.

టీడీపీ విజయం ఖాయం

రామభద్రపురం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బొబ్బిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతిరావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు జోష్యం చెప్పారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో మంగళవారం వారు విలేఖర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా బేబీనాయనకు ప్రజలంతా మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిధులతో కాకుండా బొబ్బిలి రాజులు సొంత నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు విరివిగా చేపడుతున్నారని అన్నారు. ఇప్పటికే రామభద్రపురం మండలంలో 22 గ్రామ పంచాయతీల్లో 15 గ్రామాల సర్పంచ్‌లు టీడీపీ వైపే ఉన్నారని వారు స్పష్టం చేశారు. రామభద్రపురం మండలం మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ కంచుకోటని తెలిపారు. ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న బొబ్బిలి రాజుల నాయకత్వాన్ని ప్రజలంతా బలపరచాలని వారు కోరారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు అఖండ మెజార్టీతో విజయం సాధించి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పీఠం ఎక్కుతారని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన ఉందని, ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. అలాగే ఈ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయారని తెలిపారు. టీడీపీ నాయకులు పెంట సాయికుమార్, పైడిపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోనేరు పునర్నిర్మాణానికి శంకుస్థాపన

బాడంగి, జనవరి 30: తెంటువలస సమీపంలో ఉన్న కోనేరు పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే సోదరుడు శంబంగి వేణునాయుడు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ కన్వీనర్ మరిపి శంకరరావు, తెంటు రామారావు, తెంటు సత్యనారాయణ, ఆవు సత్యనారాయణ, తెంటు రమేష్, తెంటు గౌరునాయుడు, ఉడమల కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ తనిఖీ



కస్తూర్బాలో విద్యాప్రమాణాలపై ఆరా తీస్తున్న ఎంఈవో

రేగిడి, జనవరి 30: దేవదళ కేజీబీవీ పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖాధికారి ఎంవీ ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు, పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న పంచతంత్రం, ఇంటర్ విద్యార్థుల ప్రగతిపై ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మితో చర్చించారు. అనంతరం హాస్టల్ నిర్వహణ, మెనూ అమలు తీరును పరిశీలించారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



తారాపురం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ

రామభద్రపురం, జనవరి 30: రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలంతా సహకరించాలని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు కోరారు. తారాపురంలో మంగళవారం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి వివాదాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జ్ఞానప్రసాద్, ఏఎస్ఐలు అప్పారావు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రాత్రంతా బురదగుంటలో..

- బహిర్భూమికి వెళ్లి చిక్కుకున్న వృద్ధురాలు
- పలువురి సాయంతో తప్పిన ప్రాణాపాయం



గోతిలో పడిపోయిన వృద్ధురాలు, ఇంటికి తీసుకువెళుతున్న స్థానికులు

జి.సిగడాం: ఓ 75 ఏళ్ల వయసు గల వృద్ధురాలు సోమవారం రాత్రి బహిర్భూమికి వెళ్లి బురదగుంటలో చిక్కుకుని రాత్రంతా అందులోనే ఉండిపోయిన ఘటన పొగిరి-మర్రివలస గ్రామాల మధ్య చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివ రాల మేరకు.. విజయనగరం జిల్లా పొగిరి గ్రామానికి చెందిన కామమ్మ సోమ వారం రాత్రి 9 గంటల సమయంలో బహిర్భూమికని వెళ్లింది. ఆమె ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోయింది. గ్రామంలో తెలిసినవారి ఇంటి వద్ద నిద్రపోయి ఉంటుందని కుటుంబ సభ్యులు భావించారు. అయితే దట్టమైన పొగమంచు, కారుచీకటి వల్ల ఆమె దారి తప్పి జి.సిగడాం మండలం మర్రివలస సమీపంలోని ఓ గుంటలో దిగిపోయింది. బయటకు వచ్చేందుకు ప్రయత్నించి అందులోనే పడిపోయి రాత్రంతా ఉండిపోయింది. మంగళవారం ఉదయం అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి ఆమె గు ర్తించి కొంతమంది సాయంతో బయటకు తీసు గ్రామస్థులకు సమాచారం అం దించారు. అనంతరం ఆమె దుస్తులు మార్పించి, చలిమంట వేసి సపర్యలు చేయడంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది.

మద్యం షాపులో దర్యాప్తు ముమ్మరం

వంగర: మడ్డువలస ప్రభుత్వ మద్యం షాపు నిర్వాహకులు ఇటీవల మద్యం అక్రమంగా తరలించి రాజాం స్పెషల్ బ్రాంచ్ అధికారులకు పట్టుబడిన విషయం విదితమే. ప్రాథమిక దర్యాప్తు చేపట్టిన విజయనగరం అబ్కారీ శాఖ అధికారి ప్రసాద్ ముగ్గురిని విధుల నుంచి తొలగించారు. షాపు సిబ్బందిని మంగళవారం విచారించడంతో పాటు సీసీ ఫుటేజ్, బిల్లుల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మద్దివలసలో గడ్డివాము దగ్ధం



దగ్ధమవుతున్న గడ్డివాము

వంగర, జనవరి 30: మద్దివలసలో మంగళవారం సాయంత్రం సంభ వించిన అగ్ని ప్రమాదంలో ఉత్తరావిల్లి పెద సింహాచలానికి చెందిన గడ్డివాము దగ్ధ మైంది. ఎవరో సిగరెట్ తాగి పడేయడంతో మంటలు రేగి ఉంటాయని భావి స్తున్నారు. రాజాం నుంచి అగ్నిమాపక శకటం వచ్చేసరికే గ్రామస్తులు మంటలను అదుపు చేశారు.

ఏఈ రామకృష్ణ అంత్యక్రియలు పూర్తి

రేగిడి: ఆత్మహత్యకు పాల్పడిన రేగిడి పంచాయతీరాజ్ ఏఈ వల్లూరి రామకృష్ణ అంత్యక్రియలు మంగళవారం స్వగ్రామం సోమరాజుపేటలో అశ్రునయనాల మధ్య కుటుంబీకులు పూర్తి చేశారు. రాజాంలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఆయన మృతదేహాన్ని కడసారి చూసేందుకు సమీప గ్రామాల ప్రజలు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు ఏఈ అర్థాంతరంగా తనువు చాలించడంతో కుటుంబీకులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజాం రూరల్: పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తి శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్.ఐ. వై.రవికిరణ్ తెలిపారు. ఈ నెల 24న ఆ వ్యక్తిని చికిత్స కోసం రాజాం సామాజిక ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో అదే రోజు శ్రీకాకుళం తరలించినట్లు ఆయన వెల్లడించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్.ఐ. రవికిరణ్ పేర్కొన్నారు.

మద్యం తరలిస్తూ అరెస్టు

రాజాం రూరల్, జనవరి 30: గురవాం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వేర్వేరుగా రాజాం నుంచి మద్యం సీసాలు తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్.ఐ.లు వై.రవికిరణ్, జి.పోలినాయుడు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. గురవాం గ్రామానికి చెందిన గొడే గోవిందరావును పట్టణంలోని సత్య కాంప్లెక్స్ సమీపంలో అదుపులోకి తీసుకొని... 25 సీసాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇప్పటికే అతనిపై కేసు ఉండడంతో కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్.ఐ. రవికిరణ్ తెలిపారు. గోవిందరావుకు 14 రోజులు రిమాండ్‌కు కోర్టు ఆదేశించడంతో పాలకొండ సబ్‌జైలుకు తరలించినట్లు వివరించారు. అదే గ్రామానికి చెందిన తంగుడు రమేష్ 45 మద్యం సీసాలను తీసుకు వెళ్తుండగా అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. పోలినాయుడు పేర్కొన్నారు.

రామభద్రపురం: ఆరికతోట ప్రభుత్వ వైన్ షాపు నుంచి బూసాయవలసకు అక్రమంగా 20 మద్యం సీసాలు తీసుకు వెళుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని సరుకుతో పాటు, టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ జ్ఞానప్రసాద్ తెలిపారు. గ్రామాల్లో మద్యం బెల్టుషాపుల నిరోధానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

హెల్మెట్, సీటు బెల్టు ధరించాలి



మాట్లాడుతున్న ఎంవీఐ దుర్గాప్రసాద్

విజయనగరం క్రైం, జనవరి 30: వాహనదారులు వాహనం నడిపే సందర్భంలో సీటు బెల్టుతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు ఏకాగ్రతతో ఉండాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగించరాదన్నారు. కార్యక్రమంలో ఎంవీఐలు రమణ, రవిశంకర్ ప్రసాద్, ఏఎంవీఐ ఐశ్వర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సమయ పాలన తప్పనిసరి

రేగిడి, జనవరి 30: అంగన్‌వాడీ కేంద్రాలు సమయ పాలన పాటించాలని, వీటి నిర్వహణలో బాధ్యతా రాహిత్యం ఉండకూడదని రాజాం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి తోట కనకదుర్గ కార్యకర్తలకు సూచించారు. రేగిడి, బూరాడ, ఉణుకూరు, సంకిలిలో సెక్టారు సమావేశాలను పీఓ మంగళవారం పరిశీలించారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పీఎంజేజేవైబీ, పీఎంఎస్‌బీవై పథకాలలో విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. సుపర్‌వైజర్లు నూకాలమ్మ, శశికళ, జానకి, అమ్మన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పరదేశమ్మ తీర్థం



దౌడు తీస్తున్న ఎడ్లబండి

వేపాడ, జనవరి 30: వావిలపాడులో మంగళవారం పరదేశమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దంపతులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పందాలు ఆకట్టుకున్నాయి.

సమ్మె బాటలో సెర్ప్ ఉద్యోగులు

సాలూరు రూరల్: వైఎస్సార్ క్రాంతి పథకం (వెలుగు)లో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులు తమ సమస్యల సాధనకు బుధవారం నుంచి సమ్మె చేసే యోచనలో ఉన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సాలూరులోని డిప్యూటీ సీఎం రాజన్నదొరకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సెర్ప్ ఉద్యోగులు ఈనెల 22 నుంచి సమ్మెలో ఉన్నారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఉన్న సాలూరు, పాచిపెంట, జియ్యమ్మ వలస, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, పార్వతీపురం, మక్కువ మండలాల సెర్ప్ ఉద్యోగులు మాత్రం సమ్మె చేయలేదు. ప్రస్తుతం వారు కూడా సమ్మె చేస్తామంటూ ఐటీడీఏ పీవో విష్ణుచరణ్‌కు నోటీసును అందించారు. మరోవైపు సాలూరులో డిప్యూటీ సీఎంకు వినతిపత్రంతో కూడిన సమ్మె నోటీసును అందించారు. తమను రెగ్యులర్ చేయాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు వర్తింపచేసి పదోన్నతులు ఇవ్వాలని తదితర డిమాండ్లు నేరవేర్చాలని వారు కోరుతున్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో గండిపిల్లి సింహాచలం, ఈదిబిల్లి జయకుమార్, పడాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న ఆడిట్ అధికారులు

గరుగుబిల్లి: అభివృద్ధి పనుల నిర్వహణకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను నిబంధనల మేరకు ఖర్చు చేయాలని జిల్లా ఆడిట్ అధికారులు పి.జయకుమార్, ఎస్.బాలచంద్ర అన్నారు. మండల అభివృద్ధి కార్యాలయానికి సంబంధించి రికార్డులను వారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రికవరీతో పాటు శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. మండలానికి సంబంధించి 2022-23 ఆర్థిక సంవత్సరానికి మంజూరైన సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, సీఎఫ్ఎంఎఫ్‌తో పాటు ఖర్చులకు చెందిన ఓచర్లు, రికార్డులను నిశితంగా పరిశీలించారు. పనులకు సంబంధించి కొలతలు నమోదు, పుస్తకాల్లో వ్యత్యాసాలు ఉండకూడదన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నగదు పుస్తకాలు, వార్షిక లెక్కలను పరిశీలించారు. పూర్తిస్థాయి నివేదికలను తగు చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో జి.పైడితల్లి, సీనియర్ సహాయకులు బీఆర్ఆర్ ప్రసాదరావు, ఏవో ఎస్.అర్జునరావు, జూనియర్ సహాయకుడు ఎస్.కులశేఖర్, తదితరులు ఉన్నారు.

సారా అమ్మితే రూ.2లక్షల జరిమానా

సాలూరు రూరల్: ఎన్నికల వస్తున్న నేపథ్యంలో ఎవరైనా సారా అమ్మినా, తగాదాలు సృష్టించినా రూ.2లక్షలు జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష తప్పదని సాలూరు ఇన్‌చార్జి మండల మేజిస్ట్రేట్ (తహసీల్దార్) కె.భానుప్రసాద్ హెచ్చరించారు. సాలూరు పట్టణ పోలీసులు సారా విక్రయాల అనుమానితులను మంగళవారం ఆయన ఎదుట హాజరుపర్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలను సజావుగా నిర్వహణకు అందరు సహకరించాలన్నారు. తన ఎదుట హాజరైనవారు ఎట్టి పరిస్థితుల్లో సారా విక్రయానికి పాల్పడవద్దని కోరారు. ఎటువంటి తగాదాల్లో తలదూర్చవద్దన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే జరిమానా, జైలు రెండు విధించే అవకాశాలు ఉన్నాయన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏడాదంతా పని కల్పించాలి

సీతంపేట: ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సీతంపేట సమీపంలో పాత పనుకువలసలోని వ్యవసాయ పరిశోధనా స్థలంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏడాది పొడవునా పని కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా డైరెక్టర్ ఎల్.ప్రశాంతి స్పష్టం చేశారు. మంగళవారం పాత పనుకువలసలో నిర్వహిస్తున్న పరిశోధనా స్థానాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధనా స్థాన అభివృద్ధికి అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజన రైతులకు ఉపయోగకరంగా మేలుజాతి వంగడాలు అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలకు సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని కోరారు. వరిలో విత్తన ఉత్పత్తి, కంది, చోడి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సీతారాం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు అసౌకర్యం కలగకూడదు

గరుగుబిల్లి: మండలంలోని 13 సచివాలయాల పరిధిలోని పింఛన్‌దారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో జి.పైడితల్లి, ఈవోపీఆర్‌డీ ఎల్.గోపాలరావులు సూచించారు. మంగళవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి 8,481 మందికి పింఛన్లు అందించేందుకు రూ.2కోట్ల 42లక్షల 48వేల 500 మంజూరయ్యాయన్నారు. సంబంధిత సచివాలయాలకు సంబంధించి మంజూరైన మొత్తాలు ఆయా ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. మంజూరైన ప్రాప్తికి బ్యాంకుల నుంచి డ్రా చేసి పంపిణీ చేయాలన్నారు. పంచాయతీల పరిధిలో పింఛన్‌దారులు మృతి చెందినట్లయితే ఆయా మొత్తాలను ఖాతాలకు విధిగా జమ చేయాలన్నారు. ఈ మేరకు సచివాలయ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పంపిణీలో అలసత్వం లేకుండా వ్యవహరించాలన్నారు.

భద్రతా ప్రమాణాలు పాటించాలి

సాలూరు: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని సాలూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.ఎస్.ఎస్.ప్రసాద్ సూచించారు. సత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పట్టణంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాన్ని నడుపరాదని అన్నారు. తప్పని సరిగా సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రహదారి నిబంధనలు పాటించాలని కోరారు. అతి వేగంగా వాహనాన్ని నడపకూడదని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ కె.వి.సురేష్, ఆర్టీసీ డిప్యూటీ సూపరింటెండెంట్ జి.మల్లేశ్వరరావు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల పరిశీలన



అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న కమిషనర్ సర్వేశ్వరరావు

పాలకొండ: పట్టణంలోని నీలమ్మ కాలనీలో అక్రమ కట్టడాలను అరికట్టాలని స్థానికులు స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. సామాజిక అవసరాల కోసం విడిచిపెట్టిన స్థలాన్ని తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసినట్టు ప్రాథమికంగా కమిషనర్ గుర్తించారు. మరికొన్ని ఆధారాలు తీసుకొని సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని కమిషనర్ స్థానికులకు తెలిపారు. అయితే సామాజిక అవసరాల కోసం ఉంచిన రెండు బిట్‌లలో ఒకదాని రిజిస్ట్రేషన్‌కు నెంబర్ లేకపోవడం, మరో బిట్‌కు ఎదురు నెంబర్ వేయడాన్ని డాక్యుమెంట్‌లో గుర్తించినట్టు కమిషనర్ తెలిపారు. ఆక్రమణలు నిజమైతే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వృత్తి నైపుణ్య కేంద్రాలను వినియోగించుకోవాలి

గుమ్మలక్ష్మీపురం: నైపుణ్య శిక్షణా కేంద్రాలను గిరిజన యవత సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి పేర్కొన్నారు. నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా కమల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా గుమ్మలక్ష్మీపురంలో ఐటీఐలో ఏర్పాటుచేసిన జనరల్ ప్లంబర్ ల్యాబ్‌ను ఆమె మంగళవారం ప్రారంభించారు. నైపుణ్య అధికారి యు.సాయికుమార్ మాట్లాడుతూ పదో తరగతి చదువుకుని ఉన్న నిరుద్యోగ యువకులు ఈ కోర్సులకు అర్హులన్నారు. దూర ప్రాంతవాసులకు బస్సు చార్జీలు కంపెనీ ప్రతినిధులు సమకూర్చుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమల్ వెల్ఫేర్ ఫౌండేషన్ కంపెనీ ప్రతినిధి జగదీష్, ఐటీఐ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమర యోధులకు నిశ్శబ్ద నివాళి

ఒడిశా



నిశ్శబ్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

రాయగడ: స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు స్వాతంత్ర్య సమర యోధులకు నిశ్శబ్ద నివాళి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు కార్యాలయ ప్రాంగణంలో రెండు నిమిషాలపాటు మౌన పాటించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు సీఎంకు చెంపపెట్టు

- కోర్టు తీర్పుపై టీడీపీ నాయకుల హర్షం

చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిందని టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. అధికార గర్వంతో జగన్‌రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడు కేసులని ఆరోపించారు.

జగన్ ప్రభుత్వం సిగ్గుపడాలి



మాట్లాడుతున్న జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టిన జగన్‌రెడ్డికి సుప్రీం కోర్టు తీర్పు చెంపపెట్టు అయిందని కురుపాం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో మంగళవారం టీడీపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించిందన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం సిగ్గు పడాలన్నారు. దేశంలో మహిళలపై నేరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆరో స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ 70 కేసులు నమోద వుతున్నాయన్నారు. రైతుల ఆత్మహత్యలు కూడా ఎక్కువయ్యాయని జగదీశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి ఎదురుదెబ్బ



మాట్లాడుతున్న విజయచంద్ర

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టువంటిదన్నారు. అధికార గర్వంతో జగన్‌రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడు కేసులన్నారు.

జగన్ రాజీనామా చేయాలి

గజపతినగరం: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో సుప్రీంకోర్టు తీర్పుతో ముఖ్యమంత్రి జగన్ తన పదవికి రాజీనామా చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఏ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతిపక్ష నేతలపై అనేక తప్పుడు కేసులు పెట్టి కోర్టులో చివాట్లు తినడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు. జగన్ పాలనలో మహిళలపై 43శాతం దాడులు పెరిగాయని, అలాగే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, యువత రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. పోల్ కోఆర్డినేటర్ పీవీవీ గోపాలరాజు, మాజీ జడ్పీటీసీ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు ఎ.లక్ష్మునాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి వైకుంఠం ప్రదీప్‌కుమార్, పార్లమెంట్ తెలుగు యువత చైతన్య, మిత్తిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

బాబు వైపే న్యాయం

లక్కవరపుకోట: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో సుప్రీం కోర్టు తీర్పు జగన్మోహన్‌రెడ్డికి చెంపపెట్టులాంటిదని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబుపై ఎన్ని కుయుక్తులు పన్నినా న్యాయం బాబు వైపే ఉందన్నారు. సీఎంలో అభద్రతా భావం పెరిగి పోయిందన్నారు. చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టి వేధించినా 'రా..కదిలిరా..' బహిరంగ సభలు జగన్‌కి నిద్రపట్టనివ్వడంలేదని విమర్శించారు.

జగన్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధం

మక్కువ: సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మంగళవారం శంబర గ్రామంలో ఉన్న పోలమాంబను దర్శించుకున్న అనంతరం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మహిళలకు రక్షణ లేకుండా చేయటంలో... నిత్యవసరాల ధరలు పెంచటంలో జగన్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. ఆమె వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

- వాడవాడలా బాపూజీ వర్ధంతి
- నివాళులు అర్పించిన నాయకులు, అధికారులు



సాలూరు రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద..





పార్వతీపురం రూరల్: నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



పార్వతీపురం: నివాళులు అర్పిస్తున్న జేసీ

గాంధీజీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వక్తలు అన్నారు. మంగళవారం బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. స్వతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ ప్రముఖ పాత్ర వహించారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి బృందం)



పాలకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



సీతంపేట: ఎంపీడీవో కార్యాలయంలో..



గరుగుబిల్లి: శాఖా గ్రంథాలయంలో..

కుడి ప్రధాన కాలువ నుంచి సాగునీరు నిలుపుదల

- రబీ మధ్యలో ఆపేశారని రైతుల అసంతృప్తి

గరుగుబిల్లి: తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు పరిధిలోని కుడి ప్రధాన కాలువ నుంచి సాగునీటిని నిలుపుదల చేశారు. గత నెల రోజులకు పైగా శివారు ప్రాంతం వరకు సరఫరా అయిన సాగునీరు మంగళవారం ప్రాజెక్టు అధికారులు నిలుపుదల చేశారు. గత ఖరీఫ్‌లో శివారు ప్రాంత రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా కాక పలు అవస్థలు ఎదుర్కొన్నారు. ప్రధాన కాలువ పరిధిలో సుమారు 83 ఎకరాలకు పైగా సాగునీరు సరఫరా అయ్యేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శివారు ప్రాంత రైతులకు అరకొరగా సరఫరా జరిగింది. దీంతో చెరువులు నింపుకొనేందుకు, అలాగే ఆరుతడి పంటల అవసరాలకు సుమారు 600 క్యూసెక్కుల నీటిని సరఫరా చేశారు. ప్రస్తుతం రైతుల అవసరాలు తీరడంతో సాగునీరు నిలుపుదల చేశామని ప్రాజెక్టు జేఈ ఎస్.నవీన్‌కుమార్ తెలిపారు. కుడి ప్రధాన కాలువ నుంచి పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి సాగునీరు సరఫరా అవుతుంది. అయితే రబీకి సంబంధించి మధ్యలో నిలుపుదల చేయడంతో కొంతమేర రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పాత రెగ్యులేటర్ పరిధిలో సరఫరా

తోటపల్లి బ్యారేజీ పాత రెగ్యులేటర్ పరిధిలోని ఎడమ ప్రధాన కాలువ నుంచి కాకుండా కుడి పిల్ల కాలువ నుంచి కొంతమేర తాగునీటి అవసరాల నిమిత్తం మంగళవారం నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలోని కుడి ప్రధాన కాలువ నుంచి గత నెల రోజులకు పైగా సాగునీరు పూర్తిస్థాయిలో సరఫరా చేసినా పాత రెగ్యులేటర్ నుంచి విడుదలకు చర్యలు చేపట్టలేదు. రెండు కాల్వల పరిధిలో లీకుల ద్వారా విడుదలైన నీటినే రెండు కాల్వల పరిధిలోని రైతులు వినియోగించుకున్నారు.



ఉల్లిభద్ర సమీపంలో తోటపల్లి కుడి కాలువలో అరకొరగా ఉన్న నీరు

ప్రస్తుతం ప్రాజెక్టులో 105 మీటర్లకుగాను 103.38 మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉండగా, పై నుంచి నదిలోకి 336 క్యూసెక్కుల నీరు చేరుతుంది. అయితే కుడి పిల్ల కాలువ నుంచి కేవలం 20 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గత కొద్ది రోజుల కిందట రెండు కాలువల నుంచి నీరు సరఫరా నిలుపుదల చేయడంతో పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీరు విడుదల చేస్తారన్న ఆశతో పలు ప్రాంతాల్లో రైతులు రబీలో వరి పంటతో పాటు నువ్వులు, వేరుశనగ, తదితర పంటలకు సన్నద్ధమయ్యారు. అధికారుల నిర్ణయంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. పంటల సాగు కోసం వేలాది రూపాయలతో విత్తనాలు కొనుగోలు చేశామని, తీరా అధికారులు తగిన నిర్ణయం తీసుకోకపోవడంతో నష్టాలబారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి పాత రెగ్యులేటర్ పరిధిలోని రెండు కాలువల నుంచి పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని పలు ప్రాంతాల రైతులు కోరుతున్నారు.

పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గుమ్మలక్ష్మీపురం: మన్యం ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి అన్నారు. ఎస్‌కేపాడు గ్రామ సమీపంలో నిర్మించిన అడ్వంచర్ పార్క్‌ను ఆమె మంగళవారం ప్రారంభించారు. కుటుంబ సమేతంగా వచ్చి సంతోషంగా గడపడానికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో విష్ణుచరణ్, ఎంపీపీ దీనమయ్య, జడ్పీటీసీ రాధిక, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, సర్పంచ్‌లు ఆర్.స్రవంతి, గౌరీశంకరరావు, అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

సీతానగరం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బలగ రమణమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. బూర్జ లైన్‌మాన్ తీరుపై సర్పంచ్ జి.దాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్, ఐసీడీఎస్ శాఖల పనితీరుపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రశ్నల వర్షం కురిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఏవో అవినాష్, వెలుగు ఏపీఎం, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు బాలుడు

మక్కువ: శంబర పోలమాంబ జాతరలో మంగళవారం తప్పిపోయిన బాలుడిని పోలీసులు వెతికి, తల్లిదండ్రులకు అప్పగించారు. పాచిపెంట మండలం, తాడ్రాయి గ్రామానికి చెందిన సార రామకృష్ణ లనే బాలుడు శంబర జాతరలో తప్పిపోవడంతో పోలీసు వర్గాలు సమాచారం మేరకు ఎస్ఐ నరసింహమూర్తి స్పందించారు. బాలుడిని వెతికి గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

నేడు రావుపల్లిలో 'బాబు ష్యూరిటీ'

గరుగుబిల్లి: రావుపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్టు టీడీపీ మండల అధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

కక్ష సాధింపు చర్యలు ఆపాలి



పార్వతీపురంటౌన్: నిరసన తెలుపుతున్న ఎన్ఎంయూ నాయకులు

పార్వతీపురంటౌన్: తమ సంఘానికి చెందిన సభ్యులను అరెస్టు చేసి, వివిధ రకాలుగా వేధిస్తుండడాన్ని ఆపాలని ఎన్ఎంయూ మన్యం జిల్లా డిపో కార్యదర్శి ఎ.తాతబాబు డిమాండ్ చేశారు. విశాఖ డీపీటీవో సంస్థకు నష్టం కలిగించడమే కాకుండా అన్యాయాలను ప్రశ్నించిన ఎన్ఎంయూ సభ్యులను అక్రమంగా అరెస్టు చేయించడంపై మంగళవారం స్థానిక డిపో గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంయూ నాయకులను లక్ష్యంగా పెట్టుకొని ఆర్టీసీ అధికారులు చర్యలు చేపడుతున్నారని, ఉదాహరణ విశాఖ డీపీటీవోనే అని అన్నారు. సంస్థకు లాభాలను తెచ్చుపెడుతున్న బస్ డ్రైవర్లు, కండక్టర్లపై డీపీటీవో వేధింపులు సరికాదన్నారు. **పాలకొండ:** ఎన్ఎంయూ సభ్యులు, నాయకులపై విశాఖపట్నం డీపీడీవో దాడులు ఆపాలని పాలకొండ డిపో అధ్యక్ష, కార్యదరులు వి.రాజేష్, ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. డిపో ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డీపీటీవో సంస్థకు నష్టం వచ్చే రీతిలో చేసిన ప్రవర్తన వల్ల విసిగి వేశారుతున్నారన్నారు. విజయనగరం ఈడీఈ ఆదేశాలు పట్టించుకోకుండా విశాఖ జిల్లాలో చట్ట వ్యతిరేక పనులను చేస్తున్నారని వెల్లడించారు. ఈ ధర్నాలో ఎన్ఎంయూ సభ్యులు ఎ.కృష్ణ, ఎం.వి.నాయుడు, ఎస్.వైకుంఠం, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించాలి

కురుపాం రూరల్: కురుపాం మండలంలోని ధూళికుప్ప, ఉదయపురం, కాకితాడ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకుడు వీరేష్ చంద్రదేవ్ మంగళవారం పర్యటించారు. టీడీపీని గెలిపించాలని గిరిజనులను కోరారు. గ్రామాల్లో తనను తాను పరిచయం చేసుకున్నారు.

పెట్రోల్ బంకు ప్రారంభం

కురుపాం: కురుపాంలో ఐటీడీఏ నూతనంగా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును కలెక్టర్ నిశాంత్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. దీంతో కురుపాం ప్రాంతీయులకు నాణ్యతగల పెట్రోలు లభించగలదని ప్రజలు భావిస్తున్నారు. ఎమ్మెల్యే పాములు పుష్పశ్రీవాణి, ఐటీడీఏ పీవో విష్ణుచరణ్ పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ల పరిశీలన

జియ్యమ్మవలస: తాళ్లడుమ్మ సచివాలయాన్ని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. గృహ రిజిస్ట్రేషన్లను ఆయన ప్రారంభించారు. సర్వర్ పని చేయకపోవడంతో చాలా సేపు వేచి చూసి...చివరకు అక్కడి నుంచి వెళ్లిపోయారు. తహసీల్దార్ డీవీ సీతారామయ్య, ఇతర అధికారులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన ర్యాలీ

జియ్యమ్మవలస: తాళ్లడుమ్మ పంచాయతీ చంద్రశేఖరరాజపురంలో వ్యాధులపై చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారి సంజయ్ చావ్లా ఆధ్వర్యంలో లెక్చరర్లు, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుధ్య పనులు చేపట్టారు.

భక్తులతో కిటకిటలాడిన మరియగిరి



మరియగిరికి వెళుతున్న భక్తులు



మేరీమాతను అలంకరించిన దృశ్యం

వీరఘట్టం: మండల కేంద్రానికి సమీపంలో యు.వెంకమ్మపేట వద్ద మరియగిరి కొండపై వెలిసిన మేరీమాత యాత్ర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. కులమతాలకు అతీతంగా భక్తులు వచ్చి పూజలు చేశారు. మేరీమాత విగ్రహాల వద్ద కొవ్వొత్తులు వెలిగించారు. కొబ్బరికాయలు కొట్టి, తలనీలాలు అర్పించడం మరియగిరి యాత్రలో ప్రత్యేకత యాత్రా ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మరియగిరి పై చర్చిను విద్యుత్ దీపాలతో అలంకరించారు.